సుపరి పాలనలో తొలి అడుగు

ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న డోన్ ఎమ్మెల్యే కోట్ల

బేతంచెర్ల, జూలై 29 (తెలుగుప్రభ) : సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా డోన్ ఎంఎల్ఏ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డిబుధవారం నాడు, బేతంచెర్ల మండలం లోని కొలుముల పల్లె, బల పాల పల్లె, పాపసాని కొట్టాల, తవిశి కొండ గ్రామాలలో పర్యటించారు. సంవత్సర కాలం లో మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను దశల వారీగా ప్రజలకు అంద జేస్తుందని అన్నారు. రాష్ట్ర కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం కోసం దీర్ఘ కాలిక ప్రయోజనాలు అమలు చేయుటకై, పారిశ్రామిక అభివృద్ధితో పాటు యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుట లక్ష్యంగా పని చేస్తున్నదని ఎం ఎలఎ కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. ఎడాది పాలన కార్యక్రమాల కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేస్తూ, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొలు ములపల్లె లో రోడ్లు, కరెంట్ లైట్లు, తదితర సమస్యలను ప్రజలు ఎంఎల్ఏ దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సమస్యలను వెంటనే పరిష్క రిస్తానని ఎంఎల్ఏ ప్రజలకు హామీ ఇచ్చారు. కొలుముల పల్లె లోని మండల పరిషత్ పాఠశాలను ఎంఎల్ఏ తనిఖీ చేశారు.ప్రజల, పాఠ శాల ఉపాధ్యాయుల అభిప్రాయం మేరకు పాఠశాలలో అదనపు గదులు ఏర్పాటు చేయిస్తామన్నారు. మంగళవారం బేతంచెర్ల మండలం లోని గ్రామాలలో సుపరి పాలనలో తొలిఅడుగు కార్య క్రమం విజయ వంతమయిందని టిడిపి మండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య, పోలూరు బ్రదర్స్ శ్రీనివాసరెడ్డి, రాఘవరెడ్డి బేతం చెర్ల మండల సింగిల్ విండో అధ్యక్షులు ఉన్నం చంద్రశేఖర్ అన్నారు.ఈ కార్యక్రమం లో ఉన్నం సుధాకర్, బలపాల పల్లె ఈశ్వ రయ్య టిడిపి మండల ముఖ్య నాయకులు, గ్రామాల టిడిపి నాయ కులు, టిడిపి కార్యకర్తలు, మహిళలు, సానుభూతిపరులు అధిక సంఖ్యలో గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవాలి

జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్

నంద్యాల, జూలై 29(తెలుగుప్రభ): మెరుగైన భవిష్యత్తు నిర్మించడానికి సహకార సంఘాలు పునాది లాంటివని జిల్లాలో సహకార సంఘాల బలోపేతానికి కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ సంబంధిత అధికారులను ఆదేశిం చారు. మంగళవారం కలెక్టరేట్లోని విసి హాల్ నందు జిల్లా కోఆపరేటివ్ డెవలప్మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలె క్టర్ విష్ణు చరణ్ మాట్లాడుతూ....నంద్యాల జిల్లాలో 56 కోఆపరేటివ్ సొసైటీలు ఉన్నాయని అన్నారు. సొసైటీలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రతి గ్రామానికి సొసైటీ సేవలు అందించాలని పేర్కొ న్నారు. ఇందులో ముఖ్యంగా నాబార్డు, డిసిసిబి లు ఫైనాన్షియల్ గా సపోర్ట్ చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. మల్టీపర్పస్ ఫెసిలిటీస్ సెంటర్ గోడౌన్స్ రైతుల అవసరం మేరకు ఇవ్వాలన్నారు. జిల్లాలో పండిస్తున్న పంటలకు అనవసరంగా యూరియా వాడకూడదని యూరియా ఎక్కువగా వాడటం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తే అవ కాశం ఉందన్నారు. ఒక ఎకరాకు రెండు బ్యాగులు మాత్రమే యూరియా వాడాలని అధిక మోతా దులో యూరియా వాడినట్లయితే పంట దిగుబడి తగ్గిపోయి ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఎక్కువగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కోఆపరేటివ్ అధికారి రామాంజనే యులు, నాబార్డు డిడిఎం కార్తికేయ, డిసిసిబి శివలీల, జెడి ఫిషరీస్, జెడి పశుసంవర్ధక శాఖ, తది తరులు పాల్గొన్నారు.

Niwas Housing Finance Private Limited
(Formaly known as Indostar Home Finance Private Limited)
Regd. Office: - Unit No. 305, 3rd Floor, Wing 2/E, Corporate Avenue, Andheri- Ghatkopar Link Road, Chakala, Andheri (East), Mumbai – 400093
CIN : U65990MH2016PTC271587 Tel : +91 22 65202222
Email: connect@niwashfc.com; Website: www.niwashfc.com
NIWAS HOUSING FINANCE

ప్రకటన

ఈ నోటీసు తెలియజేయునది ఏమనగా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ – హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ (రిజర్వు బ్యాంక్) సూచనలు, 2021 – మాస్టర్ డైరెక్షన్ లోని పేరా 93 నిబంధనలను అనుసరించి కంపెనీ యొక్క బ్రాంచ్ కార్యాలయం **ఇం.నెం. 2/460, 1వ అంతస్తు, పై అంతస్తులు, తేనన్నపత్రం వీధి, టి.బి. రోడ్డు, ప్రొద్దుటూరు, కడప, ఆంధ్రప్రదేశ్-516360** వద్ద గల బ్రాంచ్‌ని **1 నవంబర్, 2025** వ్యాపార సమయం ముగిసిన తరువాత సదరు బ్రాంచ్ మూసివేసి బ్రాంచ్ కార్యాలయమును **డి.నెం. 24/525, 2వ అంతస్తు, ఫెడరల్ బ్యాంక్ ఎదురుగా, గాంధీ రోడ్డు, ప్రొద్దుటూరు, కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్-516360** కు బదిలీ చేసి అక్కడే ఉండి ఆపరేషన్ చేయబడును. ఏదేని సహాయం అవసరమైన వారు పైన తెల్పిన బ్రాంచ్ కార్యాలయం వద్ద సంప్రదించవచ్చును లేదా connect@niwashfc.com ఇమెయిల్ పంపవచ్చును.
ఈ నోటీసు కంపెనీ యొక్క వెబ్‌సైట్ (www.niwashfc.com) వద్ద కూడా పొందుపర్చినారు.

నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున
(పూర్వపు ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్)
సం/-
నిధి సదాని
తేది: 30-07-2025 **చీఫ్ కాంప్లయన్స్ ఆఫీసర్**

రైతులను ఊరిస్తున్న మేఘాలు

మండలంలో వర్షపాతం చాలా తక్కువ

వర్షం కోసం ఊరు ఊరు తిరుగుతూ భజనలు

వెల్దుర్తి, జూలై 29 (తెలుగుప్రభ): వెల్దుర్తి మండలంలో వర్షపాతం చాలా తక్కువ వర్షం పడక రైతులు ఆకాశం వైపు ఎదురుచూస్తున్నారు కారు మబ్బులు నమ్ముతున్నాయి రైతులు మేఘాలు ఊరిస్తున్నాయి. మరియు వర్షం పడడం లేదు. పోయిన సంవ త్సరం కూడా వెల్దుర్తి మండలం కరువు మండలం గా ప్రభుత్వ ప్రకటించినది. ఈ సంవత్సరం కూడా వర్షాలు అందంగా మాత్రమే పొలాలు ఎండిపోతున్నాయి రైతన్న వాన కోసం ఎదురుచూస్తున్నాడు. వర్షం కోసం చెరుకులపాడు గ్రామం నుండి రైతులు భోజనం చేసుకుంటూ కాలినడకన 9 గ్రామాలు తిరుగుతూ గ్రామంలో ఉన్న దేవతలను మొక్కుతూ వర్షం కురువాలని, మంగళవారం వెల్దుర్తి చేరుకుని అక్కడ రాముల దేవాలయంలో పూజలు చేసుకొని తొమ్మిది గ్రామాలు తిరిగి వాళ్ల గ్రామం చెరుకులపాడు వెళ్తారని వారు తెలిపారు వర్షం కోసం రైతులు దేవతలకు పూజలు చేస్తున్నారు. రైతన్న మీద దేవునికి దయలేదా అని వారు తెలుపుతున్నారు.

భక్తిశ్రద్ధలతో నాగుల చవితి పండుగ

వెల్దుర్తి, జూలై 29 (తెలుగుప్రభ) : మండ లంలో వెల్దుర్తిలో నాగుల చవితి పండుగ ప్రజలు భక్తిశ్రద్ధలతో ముఖ్యంగా మహిళలు భక్తిశ్రద్ధ జరు పుకున్నారు. ఉదయాన్నే లేచి స్నానం ఆచరించి కొత్త బట్టలతో గ్రామంలో ఉన్న పుట్టినరోజు దగ్గ రికి నాగుల శిల విగ్రహాలకు ఇంట్లో చేసుకున్న పిండి వంటలు నువ్వుల పిండ నైవేద్యంతో ఆవు పాలు పుట్టలో పోసి నైవేద్యం పెట్టి భక్తిశ్రద్ధలతో మహిళలు పూజలు చేశారు పిల్లలు పెద్దలు పుట్టల దగ్గర శిలా విగ్రహాల దగ్గర భారీ సంఖ్యలో పాల్గొని నాగుల విగ్రహాలకు పుట్టలకు ప్రత్యేక పూజలు చేశారు. వెల్దుర్తి పోలీస్ స్టేషన్లో ఉన్న నాగుల విగ్రహాలకు భారీ సంఖ్యలో మహిళలు బిడ్డలు పిల్లలు పాల్గొని రోజు పూజలు చేస్తున్నారు.

కష్టపడ్డ కార్యకర్తలను గుర్తించండి

- హొళగుంద డనాపురం రోడ్డు హైవేగా ప్రతిపాదనలు
- అసెంబ్లీలో ఆలూరు సమస్యలపై ఎమ్మెల్యే వాణి వినిపించాలి

హొళగుంద, జూలై 29 (తెలుగుప్రభ) : హొళ గుంద డనాపురం రోడ్డు హైవేగా ప్రతిపాదనలు చేసినట్లు ఆలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శివ ప్రకాష్ అన్నారు. మనకు పుష్కలంగా నీరు ఉన్న వాటిని సక్రమంగా వినియోగించుకోకపోవడం వలన ఆలూరు నియో జకవర్గం అభివృద్ధిలో వెనుకబడి ఉందని, వేదావతి ప్రాజెక్టును మనం పూర్తి చేసుకున్నట్లయితే ఆలూరు నియోజకవర్గం లో సాగునీరు తాగునీరు సమస్య లేకుండా సస్యశ్యామలంగా మారుతుందని అన్నారు.తెలుగుదేశం పార్టీ ప్రారంభం నుండి పార్టీ కోసం కష్టపడ్డ నాయకులకు కార్యకర్తలకు పార్టీ పెద్దలు సముచిత స్థానం కల్పించాలని అన్నారు. విజయవాడ నుండి హుబ్లీ మీదుగా గోవా వెళ్లడా నికి హొళగుంద డనాపురం రోడ్డు ను హైవేగా మార్చి గోవా వెళ్లడానికి సులువుగా ఉంటుందని ప్రతిపాదనలు జారీ చేశారని అన్నారు. మండల అభివృద్ధి కోసం హైవ రోడ్డు వేయడానికి తన సొంత పొలాలను సైతం ప్రభుత్వానికి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. వెనుకబడ్డ మన మండలానికి హైవే గాని వస్తే కానీ విని ఎరగని రీతిలో ఉపాధి ,విద్య ,ఆరోగ్య వసతులతో పాటు అన్ని రంగాలలో అభివృద్ధి జరుగుతుందని అన్నారు.ఇందుకోసం కూటమి ప్రభుత్వంలో ఆలూరు నియోజకవర్గం లోనే వెనుకబడ్డ మండల మైన హొళగుంద పై దృష్టి ఉంచి పార్టీలకు అతీ తంగా ప్రతి ఒక్కరు అభివృద్ధిపై దృష్టి సారించాలని అన్నారు. ముఖ్యంగా ఆలూరు నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే విరుపాక్షి కూడా పార్టీలకతీతంగా ఆలూరు నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేయా లని అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రారంభం నుండి మా కుటుంబ సభ్యులందరూ కూడా పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి అనేక సేవా కార్యక్రమాలు తో పాటు ఒక పార్టీ కార్యకర్తగాను నాయకుడిగాను ఉంటూ పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటు పార్టీ మొదటి నుండి ఇప్పటివరకు పార్టీని నమ్ముకుని ఉన్న మమ్మల్ని గుర్తించి మా తండ్రి ఆశయమైన శ్రీశైలం డైరెక్టర్ పదవి పార్టీ పెద్దల ఆశీస్సులతో దక్కబోతుందని విలేఖరుల సమావేశంలో అన్నారు.

తెలుగుదేశం పాలనలోనే అభివృద్ధి

వెల్దుర్తి, జూలై 29 (తెలుగుప్రభ) : మండల కేంద్రంలో వెల్దుర్తిలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం పత్తికొండ శ్యాంబాబు ఆదేశాలకు వెల్దుర్తి మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్ గౌడ్ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి పోయి ప్రభుత్వం చేసిన పథకాలు చేయబోయే పథకాలను వివరించారు ఈ కార్యక్రమంలో వడ్డే మహేష్ హరి నాయక గిడ్డయ్య గిడ్డయ్య ఉద్యోగంలో చైర్మన్ రాజేష్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

భగవద్గీత గ్రంథ ప్రచారం

బేతంచెర్ల , జూలై 29 (తెలుగుప్రభ): త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక డోన్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో స్థానిక మండలంలోని ఆరఎస్. రంగా పురం గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ త్రైత సిద్ధాంత జ్ఞాన గ్రంథాల ప్రచారం మంగళవారం నిర్వహించారు. దైవ జ్ఞానం ప్రకారం కులాలు అహేతుకం అని, మతాలు నిషిద్ధం అని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి అని అన్నారు. త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథం, శ్రీకృష్ణుడి అసలైన జ్ఞానంను తెలియజేస్తుందన్నారు.ప్రతి ఒక్కరూ కర్మ యోగం విశిష్టత, త్రైత సిద్ధాంత జ్ఞానం తెలుసుకోవాలి అనే ముఖ్య ఉద్దేశంతో భగ వద్గీత ప్రచారం చేస్తున్నాము అని,మన శరీరంలో దేవుడు మూడు ఆత్మలు గా విభజిం పబడి ఉన్నాడని,జీవాత్మ ఆత్మపరమాత్మ ల గురించి తెలుసుకోవడమే త్రైత సిద్ధాంతం అని తెలిపారు, భగవద్గీత లో కర్మయోగం, బ్రహ్మయోగం, భక్తియోగం అనేవి దైవ ధర్మాలు అని,వాటి ప్రకారం నడుచుకుంటే కర్మ నుండి బయట పడేసి మనిషికి ముక్తిని ఇస్తాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలోత్రైతసిద్ధాంతంప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక డోన్ కమిటీ అధ్యక్షుడు, సభ్యులు నాగార్జున సుబ్బయ్య, వెంకటేశ్, గిరి, సుంకన్న, సురేంద్ర, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

కూటమితోనే అభివృద్ధి

హొళగుంద, జూలై 29 (తెలుగుప్రభ): హొళగుంద లోని ఈర్లకట్ట దగ్గర బూత్ నంబర్ 34, 35, 36లో భాగంగా మండల కన్వీనర్ వీరన్న గౌడ్ ఆధ్వ ర్యంలో జరిగిన సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమనికి ముఖ్య అతిథి లుగా టిడిపి సీనియర్ నాయకులు ఎన్ సి శివ ప్రకాష్ పాల్గొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టా త్మకంగా ప్రవేశపెట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం చేపట్టినటువంటి అభివృద్ధి పనులను గురించి ప్రజలకు వివరించారు. ఏడాది పాలనపై ప్రజల అభిప్రా యాలను సేకరించారు. సుపరిపాలన కరపత్రాలను ప్రజలకు అందించారు. మునుముందు కూటమి ప్రభుత్వం ప్రజలకు అనేక పథకాలు అందేలా చూడా లని ప్రజలు కోరుకున్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిగా ప్రజలకు అందే వరకు అధికారులను నిద్రపోనివ్వరని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఈడిగ గోవింద్ గౌడ్, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పంపాపతి, దిడ్డి వెంకటేష్, అబ్దుల్ సుభాన్, ఎర్రిస్వామి, జనసేన మండల కన్వీ నర్ అశోక్, తిప్పన్న, బుదగజంగాల రామాంజిని, జాకీర్, కురువ మంజునాథ్, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల ఆవరణలో చెట్లు నాటిన మాజీ ఎంపీపీ

వెల్దుర్తి, జూలై 29(తెలుగుప్రభ): వెల్దుర్తిలో ఏ బి ఎం ఎయిడెడ్ ప్రాథ మిక పాఠశాల నూతన భవన ఆవర ణలో మాజీ ఎంపీపీ దశరథ రామ్ రెడ్డి చర్చి పెద్దలు ఉపాధ్యాయుని విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. దశరథ రామ్ రెడ్డి మాట్లా డుతూ పూర్వపు భవనం స్థలంమేము ఇచ్చిందేనని శిధిలావస్థకు చేరుకోవ డంతో పాటు అసౌకర్యం పరిశు భ్రంగా ఉండకపోవడంతో మాజీ ఎంపీపీ కాలనీకి అనుకొని ఉన్న 30 లక్షల విలువ చేసే 30 సెంట్లు స్థలాన్ని పాఠశాల భవనానికి ఇచ్చారు. అంతేకాకుండా దాదాపు 6 లక్షలతో తరగతి గదుల నిర్మాణం చేశారు. ప్రస్తుతం లెట్రిన్ బాత్రూమ్ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. నూతన పాఠ శాల భవనంలో విద్యార్థుల చేరిక పాఠాలు మొదలయ్యాయి. పాఠశాల ఆవరణంలో పచ్చదనం పరిశుభ్రత ఉండాలన్న సంకల్పంతో మొక్కల పెంపకం చేపట్టినట్లు మాజీ ఎంపీపీ దశరథ రామ్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ ఏసేపు సంఘ పెద్దలు ఉపాధ్యాయుని రూతమ్మ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ బస్సు ప్రారంభం

వెల్దుర్తి, జూలై 29 (తెలుగుప్రభ) : వెల్దుర్తి లో మంగళవారం తెలుగుదేశం నాయ కులు, సిపిఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు బస్సు ప్రారంభోత్సవం చేశారు . తెలుగుదేశం సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ ఎల్ఈ జ్ఞానేశ్వర్ గౌడ్ సీనియర్ జిల్లా నాయకులు బొమ్మిరెడ్డిపల్లి సుబ్బారాయుడు, టీడీపీ మండల అధ్యక్షుడు బలరాం గౌడ్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమన్న సిపిఐ మండల కార్యదర్శి కృష్ణ బస్సును ప్రారంభించారు. వెల్దుర్తి నుండి మోడల్ స్కూల్ వరకు బస్సు ప్రభుత్వం ఎమ్మెల్యే శ్యాంబాబు శ్యాం బాబు సహకారంతో జిల్లా కలెక్టర్ రంజిత్ భాష మొదలు వారి సహకారంతో మోడల్ స్కూల్ బస్సు సౌకర్యం నెరవేరిందని విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో చిన్న మాధులు శివ తల్లి దండ్రులు పాల్గొన్నారు.

శాఖల పనితీరు సూచికల లక్ష్యాలను సాధించాలి

కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు, జూలై 29(తెలుగుప్రభ): స్వర్ణాంధ్ర విజన్ ప్రణాళిక అమ లులో భాగంగా వివిధ శాఖల పనితీరు సూచికల లక్ష్యాలను సాధించాలని కలె క్టర్ పి.రంజిత్ బాషా జిల్లా అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్వర్ణాంధ్ర విజన్ ప్లాన్ కీ పెర్ఫార్మెన్స్ ఇండికే టర్స్ లక్ష్యాల సాధన అంశాలపై ఆయా శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్ ప్లాన్ అమలులో భాగంగా ప్రతి సంవత్సరం 15% అభివృ ద్ధిని సాధించేందుకు వీలుగా ఆయా శాఖల అభివృద్ధి లక్ష్యాలతో కీ పెర్ఫా ర్మెన్స్ ఇండికేటర్లను నిర్దేశించడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి ఆయా శాఖలు గత ఆర్థిక సంవత్సరంలో సాధించిన ఫలితాలను పోర్టల్ లో అప్లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే 202526 సంవత్సరా నికి నిర్దేశించబడిన నెల, త్రైమాసం, అర్ధ సంవత్సరం, సంవత్సర లక్ష్యాలను కూడా పొందుపరచాలన్నారు. జిల్లాకు నిర్దేశించిన టార్గెట్ లను మండల వారీగా విభజించి పోర్టల్ లో ఆగస్టు 8 లోపు మండల స్థాయి డేటా ఎంట్రీని పూర్తి చేయాలన్నారు. మండల వారీగా నిర్దేశించిన లక్ష్యాల వివరాలను పోర్టల్లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. ప్రతినెల పనితీరు సూచికల లక్ష్యాల సాధనపై సమీక్షలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటనా రాయణమ్మ, సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, ఏడి భారతి పోర్టల్ లో పనితీరు సూచికల లక్ష్యాలను ఏ విధంగా పొందుపరచాలన్న విధానాన్ని మార్గదర్శనం చేశారు. సమావేశంలో ఎస్ఈ ఉమాపతి, సీఈఓ జడ్పి నాసర రెడ్డి, హౌసింగ్ పీడీ చిరంజీవి, డిడబ్ల్యుఎంఏ పిడి వెంకట రమణయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి తదితర జిల్లా అధికా రులు పాల్గొన్నారు.

జిల్లాను గ్రీన్ ఎనర్జీగా తీర్చిదిద్దాలి

- పీఎం సూర్యా ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల, జూలై 29(తెలుగుప్రభ): ప్రధాన మంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా నంద్యాల జిల్లాను గ్రీన్ ఎనర్జీగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, కలె క్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పీఎం సూర్య ఘర్ పథకంపై ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తహ సిల్దార్ లు, ఎంపీడీవోలు, ఏపిఎం లతో వీడియో కాన్ఫ రెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో ప్రతి ఒక్కరూ పీఎం సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకొని జిల్లాను గ్రీన్ ఎనర్జీగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. ఈ పథకం ద్వారా ఆదాయం పెరగ డంతో పాటు పొల్యూషన్ నివారించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించుకునేందుకు దోహదపడుతుంద న్నారు. ఒకసారి ఇంటి పై కప్పులపై సోలార్ ప్యానల్ పెట్టుకుంటే 25 ఏళ్ల వరకు విద్యుత్ సమస్య ఉండద న్నారు. ఎక్కువ విద్యుత్ ఉత్పత్తి అయితే ప్రభుత్వానికి అమ్మవచ్చు కరెంటు పోతుందనే టెన్షన్ ఉండదు ఈవి, ఎలక్ట్రానిక్ వాహనాలు చార్జింగ్ లాంటివి కూడా ఏర్పాటు చేసుకోవచ్చునన్నారు. కావున ప్రతి గ్రామాన్ని మోడల్ సోలార్ విలేజ్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేయా లన్నారు. ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తహసి ల్దార్లు, ఎంపీడీవోలు, ఏపీఎంలు, గ్రామాలకు వెళ్లి ప్రజాప్రతినిధులను ఎంపీటీసీ, జడ్పిటిసి తదితరులను ఇన్వాల్వ్ చేసి ప్రతి ఇంటి రూప్ టాప్ పైన సోలార్ సిస్టం ఇన్స్టాల్ చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు బ్యాంకర్ల సహకారం ఎంతో అవసరమ న్నారు. నంద్యాల జిల్లాలోని ఏడు నియోజకవర్గాలలో ఒక్కొక్క నియోజకవర్గానికి 10 వేలు టార్గెట్ ఇవ్వడం జరిగిందన్నారు. ఏడు నియోజకవర్గాలకు కలిపి 70 వేల టార్గెట్ చేయాల్సి ఉందన్నారు. ఈ పథకం ద్వారా ఒక కిలో వాట్ కు 30 వేల సబ్సిడీ, 2, కిలో వాట్స్ కి 60 వేలు, 3,కిలో వాట్స్ కి 78, వేలు సబ్సిడీ ఉంటుం దన్నారు. ఎస్సీ ఎస్టీలకు 100% సబ్సిడీ ఉంటుంద న్నారు. మంచి పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినేగం చేసుకుని రాబోయే రోజులలో నంద్యాల జిల్లాను సోలార్ వెలుగులతో నింపి దేశంలోనే ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు.

అక్టోబర్ 2లోపు సింగిల్ యూజ్

ప్లాస్టిక్ వస్తువులను నిషేధించాలి

కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ డా.పి.కృష్ణయ్య

కర్నూలు ప్రతినిధి, జూలై 29 (తెలుగుప్రభ): సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల నిషేధాన్ని అక్టోబర్ 2లోపు పూర్తిగా అమలు చేయాలని, అందుకు అన్ని శాఖలు బాధ్యతతో పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డా.పి.కృష్ణయ్య పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల నిషేధంపై కలెక్టర్ పి.రంజిత్ బాషా తో కలిసి స్టేక్ హోల్డర్ విభాగాలతో కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణానికి ప్లాస్టిక్ నియంత్రణ చాలా ముఖ్యమైన అంశమని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు మానవాళికి చాలా ప్రమాదకరమని అన్నారు. అక్టోబర్ 2 లోపు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. పర్యా వరణ పరిరక్షణ కొరకు ముఖ్యమంత్రి ఎంతో ప్రాధాన్య తను కల్పించి స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రతి మూడవ శనివారం రాష్ట్ర వ్యాప్తం గా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అమలు చేస్తున్నారని అన్నారు. పట్టణాలు, నగరాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం ఎక్కువగా ఉందని, వాటిని అరికట్టేందుకు మున్సిపల్ కమిషనర్లు ఈ అంశంలో కీలక పాత్ర పోషించాలన్నారు. ఒకప్పుడు గుడ్డ సంచులు, వైర్ బ్యాగ్ లతో మార్కెట్ కి వెళ్ళేవారమని, పాత పద్ధతిలోకి వెళ్ళేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో ఉన్న ఫంక్షన్ హాల్లు, కళ్యాణ మండ పాలు, ఆస్పత్రులు, షాపింగ్ కాంప్లెక్స్ లు, ఆస్పత్రులు, కూరగాయల మార్కెట్లు, దేవాలయాల్లో, హోటల్స్, చికెన్ షాపులతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించేలా తగిన చర్యలు తీసుకోవడమే కాకుండా వాటిపై అవగాహన కల్పిం చేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాల న్నారు. ఈ ప్రాంతాల్లో ప్లాస్టిక్ వాడకానికి ప్రత్యా మ్నాయంగా గుడ్డ సంచులు, జ్యూట్ బ్యాగ్ లు, బయో డిగ్రేడబుల్ ప్లాస్టిక్ సంచులను అమ్మే విధంగా చర్యలు తీసుకోవాలని చైర్మన్ అధికారులను ఆదేశించారు. చేనేత జౌళి శాఖ సహకారంతో మెప్మా అధికారులు మహిళా సంఘాల సభ్యులతో గుడ్డ సంచులు తయారు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎయిర్పోర్ట్, రైల్వే స్టేషన్, ఏపీఎస్ఆర్టీసీ బస్ స్టాండ్ లలో కూడా ప్లాస్టిక్ నిషేధం గురించి అడ్వర్టైజ్మ